




నేడు మంత్రి పార్థసారథి రాక

ప్రజాశక్తి-నెల్లూరు : రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి శుక్రవారం జిల్లాలో పర్యటించనున్నారు. శుక్రవారం 8.30 గంటలకు రూరల్ మండలం అల్లీపురంలోని ఎంఎల్ఎ సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి నివాసానికి మంత్రి పార్థసారథి చేరుకుంటారు. అనంతరం 9.30 గంటలకు ఎంఎల్ఎ సోమిరెడ్డితో కలిసి తోటపల్లి గూడూరు మండలం వరిగొండలో హౌసింగ్ లేఅవుట్ ను మంత్రి పరిశీలించి లబ్ధిదారులతో మమేకమవుతారు. ఉదయం 11:30 గంటలకు మంత్రి పార్థసారథి పొదలకూరు చేరుకుంటారు. అక్కడ హౌసింగ్ లేఅవుట్ ను పరిశీలించి, లబ్ధిదారులతో మాట్లాడతారు. మధ్యాహ్నం ఒంటిగంటకు నగరంలోని జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులతో సమీక్ష నిర్వహిస్తారు. అనంతరం స్థానిక సంతపేట లోని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి నివాసానికి చేరుకుంటారు. అక్కడ నుంచి తిరుపతి జిల్లా గూడూరు సమీపంలోని ఆదిశంకర ఇంజనీరింగ్ కళాశాల సిల్వర్ జూబ్లీ వేడుకల్లో పాల్గొంటారు.


కొలుసు పార్థసారథి, గృహ నిర్మాణ శాఖ మంత్రి

మిరప పంటకు తెగుళ్ల బెడద

ఎండుబారుతున్న మొక్కలు -రైతన్నల దిగాలు


తెగులు సోకిన మిరప పంట

ప్రజాశక్తి -సైదాపురం

మండలంలోని రామసాగరం పంచాయతీ తూర్పుపూండ్ల గ్రామంలో సాగైన మిర్చి పంటకు తెగుళ్ల బెడద నెలకొంది. ఆకుముడుత, బొబ్బెర, నల్లి, వైరస్, కొమ్ముకుళ్లు తెగుళ్లు సోకాయి. ఒక్కసారిగా మూడు, నాలుగు రకాల తెగుళ్లు వ్యాపించడంతో చెట్టంతా ముడచుకుపోతోంది బొబ్బ తెగులుతో పంట ఎండు బారుతుండగా ఆకుముడతతో ఆకులు ముడత పడుతున్నాయి. ఎన్ని మం దులు పిచికారీ చేసినా తెగులు అదుపులోకి రాలేదని రైతులు ఆవేదన చెందు తున్నారు. ఇలా మందులు పిచికారీ చేయడంతో అదనపు ఖర్చు అవుతుందని చెబుతున్నారు.

తగ్గనున్న దిగుబడి .. ధర పతనం

ఈ ఏడాది వెల్డన్ ఫైవ్, ప్రియాంక విత్తనం సాగు చేశామని, ఎకరాకు 30 నుంచి 40 క్వింటాళ్ల దిగుబడి వస్తుందని రైతులు ఆశిం చారు. మూడు, నాలుగు రకాల తెగుళ్లు వ్యాపిం చడంతో దిగుబడి గణనీ యంగా తగ్గే ప్రమాదమందని ఆందోళన చెందుతున్నారు. ఓ వైపు దిగుబడి తగ్గుతుంటే, మరోవైపు మార్కెట్‌లో కిలో రూ.15 నుంచి రూ.18 ధర పడిపోవడంతో పంట కోయలేక అలాగే వదిలేస్తున్నారు. వ్యవసాయ అధికారులు పంటను పరిశీలించి, సలహాలు ఇవ్వాలని రైతులు కోరుతున్నారు.

కోలుకోలేని దెబ్బ..

అమ్మినేని సుబ్బరామయ్య నాయుడు తూర్పుపూండ్ల



రెండెకరాల్లో మిరప సాగు చేశా. రూ.2లక్షలు ఖర్చయింది. బాగా పెరిగిందనుకోలోపే నల్లి, ఆకు ముడుత వైరెస్, తెగుళ్లు ఆశించాయి. మిరప పంట ఎండిపోతుంది ఎన్ని మందులు పిచికారీ చేసినా అదుపు లోకి రావడం లేదు.

గిట్టుబాటు ధర కల్పించాలి

రవిచంద్ర, మిరప రైతు , తూర్పు పూండ్ల



ఈ ఏడాది మిర్చి ధరలు పతనం అవుతాయని ఊహించలేకపోయాం తెగుళ్ళతో అరకొర వచ్చిన పంటను గిట్టుబాటు ధర లేక అమ్ముకోలేక పోతున్నాం. ప్రభుత్వం స్పందించి మిర్చి రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలి.


కందుకూరులో జరుగుతున్న పొగాకు వేలం ప్రక్రియను పరిశీలిస్తున్న చైర్మన్ యశ్వంత్ కుమార్


పొగాకు పంటకు గ్రేడింగ్ తప్పనిసరి

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు రెండో పొగాకు వేలం కేంద్రాలను భారత పొగాకు బోర్డు చైర్మన్ చిడిపోతు యశ్వంత్ కుమార్, వైస్ చైర్మన్ బ్రహ్మయ్యతో కలిసి గురువారం సందర్శించారు. వారు వేలం జరిగే విధానాన్ని పరిశీలించి బయ్యర్లు రైతులకు మంచి ధరలు ఇవ్వాలని కోరారు. రైతులను ఉద్దేశిస్తూ వారు ప్రస్తుత మార్కెట్‌ను దృష్టిలో ఉంచుకుని వేలంలో వెళ్లే పొగాకుని మాత్రమే తీసుకు రావాలని కోరారు. వారు అంతర్జాతీయ స్థాయిలో ఉన్న పొగాకు ఉత్పత్తి నీ వివరించారు. పొగాకు బోర్డు ఎప్పుడూ రైతుల మంచి కోసమే పని చేస్తుందని తెలిపారు. వేలం కేంద్రాల కు వచ్చే ముందు ఒకసారి తమ పొగాకు బేలను సరి చూసుకోవాలని తేమ,వేడి, షాఫ్ట్ లేకుండా చూడాలని అన్నారు. రైతు సోదరులు కచ్చితంగా గ్రేడింగ్ చేయాలని కోరారు. గ్రేడింగ్ సరిగా చేయక పోతే మార్కెట్ జరపడం కష్టం అని చెప్పారు. రైతు నాయకులు,రైతులు, బోర్డు సిబ్బంది పాల్గొన్నారు.

కాకాణికి మళ్లీ కోర్టులో చుక్కెదురు..

బెయిల్ విచారణ వాయిదా

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి


కాకాణి గోవర్ధన్‌రెడ్డి

మాజీ మంత్రి, వైసిపి నెల్లూరు జిల్లా అధ్యక్షులు కాకాణి గోవర్ధన్‌రెడ్డి కోర్టులో ఆయనకు చుక్కెదురయ్యింది. గురువారం హైకోర్టులో కాకాణి గోవర్ధన్‌రెడ్డి బెయిల్ పిటిషన్‌పై వాదోపవాదాలు జరిగాయి.కాకాణి తరపు లాయర్ ఆయనకు ఎందుకు బెయిల్ ఇవ్వరంటూ కోర్టులో గట్టిగా వాదించినట్లు సమాచారం. ఈవిచారణను శుక్రవారానికి వాయిదా వేసినట్లు తెలిసింది.అక్రమ మైనింగ్, ఎస్సి, ఎస్టి కేసుల్లో కాకాణి గోవర్ధన్‌రెడ్డి బెయిల్ కోసం ప్రయత్నిస్తున్నారు. ఇప్పటికి రెండు సార్లు బెయిల్ పిటిషన్లను న్యాయమూర్తి వాయిదా వేశారు. కాకాణి డిఎస్‌పి ఎదుట హాజరవ్వాలని మూడు సార్లు పోలీసులు నోటీసులు జారీ చేశారు. బెయిల్ రాకపోవడంతో కాకాణి ఎవరికీ అందుబాటులో లేకుండా ఉన్నారు. ఆయన ప్రస్తుతం హైదరాబాద్‌లో ఉన్నట్లు సమాచారం.బెయిల్ కోసం తీవ్రంగా ప్రయత్నిస్తున్న కాకాణికి కోర్టులో చుక్కెదురవుతుంది. ఏ క్షణంలోనైనా పోలీసులు అరెస్టు చేస్తారని ఆందోళనతో ఆయన నెల్లూరుకు రావడంలేదని తెలుస్తుంది.శుక్రవారం బెయిల్ పిటిషన్‌పై కోర్టు తీర్పును బట్టి కాకాణి భవిష్యత్తు కార్యాచరణ ఉంటుందని సమాచారం.

అంబేద్కర్‌కు నివాళి

ప్రజాశక్తి-కందుకూరు : మూడో రోజు స్కందపురి పెయింటర్స్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. బాబాసాహెబ్ అంబేద్కర్134వ జయంతి సందర్భంగా కందుకూరు పట్టణ నడిబొడ్డులో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి ఏప్రిల్ 1 నుంచి 13వ తేదీ వరకు జరుగుతున్న నివాళి అర్పించు కార్యక్రమం.ఏ ఏ డి అసోసియేషన్, జాషువా సాహిత్య సాంస్కతిక సంస్థ,దమ్మచక్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో గత నాలుగేళ్ల నుంచి .జరుగుతున్నాయి. అందులో భాగంగా మూడవ రోజు గురువారం స్కందపురి పెయింటర్స్ వర్కర్స్ యూనియన్ నివాళు లర్పించారు. స్కందపురి పెయింటర్స్ వర్కర్స్ యూనియన్ నాయకులు జంగాల రవి, కంకణాల బ్రహ్మయ్య, చనమాల బాలు ,డి.నాగరాజు యం.రాంబాబు సిహెచ్.ప్రసన్న,ప్రవీణ్ గేరా శివ,గేరా నరేష్ పి. మాలకొండయ్య యన్.క్రాంతి బి.శ్రీను రోజాబాబు ,రాము,యం. యోహాన్,సిహెచ్.చిన బ్రహ్మయ్య సామాజికవేత్త గేరా చిరంజీవి ముస్లిం ఐక్యవేదిక అధ్యక్షులు షేక్. మహ బూబ్ బాషా న్యాయవాదులు ముప్పవరపు.కిషోర్,లింగా బత్తిన బ్రహ్మయ్య ,ఉపాసక గాండ్ల.హరిప్రసాద్, ఎ. ఎ. డి ఉపాధ్యక్షులు చనమాల. కోటేశ్వరరావు ఉన్నారు.


అభివృద్ధి పనులకు శిలాఫలకాన్ని అవిష్కరిస్తున్న ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు

కందుకూరు అభివృద్దే ధ్యేయం : ఇంటూరి

ప్రజాశక్తి-కందుకూరు

కందుకూరు పట్టణంలోని 2వ వార్డు ఉర్దూ స్కూల్ వద్ద రూ. 35 లక్షలతో నిర్మించిన నూతన సి.సి రోడ్లను గురువారం ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు ప్రారంభించారు. 2వ వార్డు జనార్ధన కాలనీ పుట్ట వద్ద రూ. 14 లక్షలతో నిర్మిస్తున్న నూతన సి.సి డ్రెన్ శంకుస్థాపన కార్యక్రమం ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు చేతులమీదగా జరిగింది. పట్టణంలో ఇప్పటికే పెద్ద ఎత్తున అభివద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని, అభివద్ధి జరుగుతున్నప్పుడు ప్రజలు అందరూ సహకరించాలని ఎంఎల్ఎ కోరారు. . 2వ వార్డు పరిధిలో కొన్ని సమస్యలను స్థానికులు ఎంఎల్ఎ దృష్టికి తీసుకొచ్చారు. వాటిని కూడా త్వరితగతిన పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, పట్టణ టిడిపి మాజీ అధ్యక్షులు పిడికిటి వెంకటేశ్వర్లు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ఉప్పుటూరి శ్రీనివాసరావు, ఉన్నం వీరస్వామి చిలకపాటి మధు, షేక్ రఫీ, బెజవాడ ప్రసాద్, ముచ్చు శ్రీను వడ్డెళ్ళ రవిచంద్ర, రావూరి రామకోటయ్య, వాకా రాజారెడ్డి స్థానిక నాయకులు షేక్ నాగూర్, కూనం నరేంద్ర, గడ్డం మాలకొండయ్య, తుమాటి బ్రహ్మయ్య, మర్రిపూడి శ్రీను, కంద్రా మాలకొండయ్య, చుండూరి శ్రీను, పువ్వాడి కోటయ్య, ముచ్చు వేణు, పులి నాగరాజు, షేక్ మమ్ముషా, యర్రా ముసలయ్య, తిరుమలశెట్టి మధు, రామరాజు, వెంకాయమ్మ, షేక్ కాలేషా, మురళి, సుల్తాన్ ఉన్నారు.


ఆక్స్‌ఫర్డ్‌లో వార్షికోత్సవ వేడుకలను జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభిస్తున్న దృశ్యం

'ఆక్స్‌ఫర్డ్' వార్షికోత్సవ వేడుకలు

ప్రజాశక్తి-కందుకూరు : పట్టణంలోని బిఆర్ ఆక్స్‌ఫర్డ్ ఒలంపియాడ్ స్కూల్ 11వ వార్షికోత్సవ వేడుకలు గురువారం రాత్రి పామూరు రోడ్‌లోని ఆక్స్‌ఫర్డ్ స్కూల్ క్రీడా మైదానంలో ఘనంగా నిర్వహించారు. క్రీడా మైదానం అంతా ఫ్లడ్ లైట్ల వెలుగుల కాంతులతో నిండి పోయి అంగరంగ వైభవంగా విద్యార్థులు, తల్లిదండ్రులు సుమారు 5 వేల మందికి పైగా హాజరైన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా ప్రముఖ సినీ నటులు, మోటివేటర్ కెవి ప్రదీప్, జెసి సరస్వతి లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు విద్యార్థులకు, తల్లిదండ్రులకి, ఉపాధ్యాయులకు విలువైన సూచనలు,సలహాలు చక్కగా తెలియజేశారు. విద్యార్థినీ,విద్యార్థులు పలు సాంస్కతిక కార్యక్రమాలు, నత్యాలతో అలరించారు. ఆక్స్‌ఫర్డ్ విద్యాసంస్థల చైర్మన్ ఉన్నం భాస్కరరావు , కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు, డైరెక్టర్స్ జి. బాల భాస్కరరావు,బి. నరేంద్రబాబు, పాఠశాల డీన్, ప్రిన్సిపాల్స్,డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్,ఇంటర్ కాలేజ్ ప్రిన్సిపాల్స్, కనిగిరి స్కూల్,కాలేజ్ లకు సంబంధిత డైరెక్టర్, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

జంగిల్ తొలగింపు

ప్రజాశక్తి - గుడ్లూరు రూరల్

మండలంలోని పరకంటపాడులో త్రాగునీటి ఇక్కట్లు -.పారిశుధ్యం అస్తవ్యస్తం .అనే ప్రజాశక్తి కథనంపై అధికారులు స్పందించాచరు. గురువారం మాచవరం నుంచి పరకంటపాడు వెళ్లే రహదారి వెంబడి జంగల్‌ను తొలగించారు. గ్రామంలోని సిసిరోడ్లకు ఇరువైపులా ఉన్న జంగిల్‌ని కూడా తొలగిస్తామని అధికారులు హామీ ఇచ్చారు .మురుగు ఎక్కువగా ఉన్న స్థలాలను గుర్తించి .వారికి నోటీసులు అందజేశారు. స్థానిక సర్పంచ్ కోలా కొండయ్య . బోరు రిపేరుకు అవసరమైన చర్యలు తీసు కుంటున్నారు. స్పందించి వెంటనే సమస్యలను పరిష్కారం చేయడం పట్ల ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు.


చెట్లు తొలగిస్తున్న దృశ్యం

తపాలా కార్యాలయం ఎదుట ధర్నా

ప్రజాశక్తి-నెల్లూరు



ధర్నా చేస్తున్న దృశ్యం

బిజెపి ప్రభుత్వం తపాల, బిఎస్ఎన్ఎల్ శాఖ ఉద్యోగుల పట్ల నిరంకుశంగా వ్యవహరిస్తూ ఆయా శాఖలో పనిచేసి ఉద్యోగవిరమణ పొందిన అనంతరం తీసుకుం టున్న పెన్షన్‌కు సంబంధించిన నియమని బంధనలను అర్థరహితంగా సవరణ చేస్తూ నిర్ణయం తీసుకోవడం దుర్మార్గమంటూ ఆల్ ఇండియా పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా కమిటీ విమర్శించింది. గురువారం ఆల్ ఇండియా పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ పిలుపు మేరకు నగరంలోని ప్రధాన తపాలా కార్యాలయం , బిఎస్ఎన్ఎల్ కార్యాలయం ఎదుట పెన్షనర్లు ఆందోళన కార్యక్రమం చేపట్టారు. నాయకులు మాట్లాడుతూ ఇటీవల నిర్వహించిన పార్లమెంట్ సమావేశాల్లో దేశ ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్‌తో పెన్షన్ రూల్స్‌ను సవరణ చేసి కేంద్ర ప్రభుత్వ పెన్షనర్లపై తన నిరంకుశత్వాన్ని చాటుకుందన్నారు. గతంలో ప్రభుత్వం వేతన కమిటీ సిఫార్సులును పరిగణలోకి తీసుకోవడం వల్ల పెన్షనర్లకు పెన్షన్ పెరుగుదల కనిపించేంది. అయితే బిజెపి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వల్ల పాత పెన్షనర్లు తీసుకుంటున్న పెన్షన్‌పై ఎటువంటి పెరుగుదల ఉండదన్నారు. ఈ విధానం అమలు అయితే దేశ వ్యాప్తంగా ఉన్న కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్లకు తీవ్ర నష్టం చేకూరుతుందన్నారు. ఈ సవరణపై కేంద్ర ప్రభుత్వం పునరాలోచ చేసి పెన్షనర్లకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు.అనంతరం తపాల, బిఎస్ఎన్ఎల్ పెన్షనర్లు కేంద్ర ప్రభుత్వ పెన్షన్ సవరణ పై పునరాలోచన చేయాలని విజ్ఞప్తి చేస్తూ నిరసన పత్రాన్ని సంబంధిత అధికారుల ద్వారా ప్రధాని నరేంద్రమోడీకి అందే విధంగా పోస్టు చేశారు. జాన్ ఆంటోని, టి.నాగేశ్వరరావు, కె.సూర్యనారాయణ ఉన్నారు.

సుందరమైన నగరంగా తీర్చిదిద్దుతాం..

ప్రజాశక్తి-కందుకూరు



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు

పురపాలకసంఘ అనుమతుల మేరకు వాణిజ్య , గృహ నిర్మాణాలు చేపట్టాలని ఎంయల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు కోరారు. గురువారం ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు విలేకర్ల సమావేశం నిర్వహిచారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి వార్డులో మౌలిక వసతులు కల్పన, పట్టణ సమగ్ర అభివద్దే తన లక్ష్యమన్నారు. అభివద్ధి చేసి చూపించేది కూటమి ప్రభుత్వమని, మాటలు చెప్పేది వైకాపా ప్రభుత్వమని నాగేశ్వరరావు పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో ముఖ్యమంత్రిగా వ్యవహరించిన జగన్మోహన్ రెడ్డి రామాయపట్నం పోర్టు పనుల ప్రారంభోత్సవ కార్యక్రమంలో కందుకూరు మున్సిపాలిటీ అభివద్ధికి 26 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేస్తున్నామని చెప్పి అరకొర నిధులిచ్చి ప్రజలను మోసం చేశారని ఎంఎల్ఎ విమర్శించారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో ఫిబ్రవరి 15 తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమం సందర్భంగా కందుకూరు పట్టణానికి విచ్చేసినప్పుడు మున్సిపాలిటీకి 50 కోట్ల రూపాయల నిధులు కేటాయించడం జరిగిందని తెలిపారు. పట్టణ అభివద్ధికి ముందుగా 26 కోట్ల రూపాయలు నిధులకు ప్రణాళికలు అంచనాలు తయారు చేయాలన్నారు.. దానిలో భాగంగా అన్ని వార్డుల్లో మౌలిక వసతులు కల్పనలో భాగంగా 25 కిలోమీటర్ల మేర రోడ్లు, 14 కిలోమీటర్ల మేర డ్రైన్ లకు నిధులు అవసరమవుతాయని పురపాలక శాఖ మంత్రివర్యులు పి. నారాయణ, నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, నుడా విసి సూర్యతేజ, మున్సిపల్ అధికారులతో జరిగిన సమీక్ష సమావేశంలో చర్చించామన్నారు. ఎవరైనా మున్సిపాలిటీ నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేపట్టి తన పేరు గానీ , పార్టీ పేరు కానీ వాడుకొంటే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. అమత్ 2.0 పథకం కు కందుకూరు మున్సిపాలిటీ ఎంపికైందన్నారు. త్వరలో 49 కోట్ల రూపాయల నిధులు కేటాయించబడతాయన్నారు. పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు కందుకూరు మండల పార్టీ అధ్యక్షులు నార్నె రోశయ్య గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షులు నాగరాజు ,కందుకూరు పట్టణ మాజీ టిడిపి అధ్యక్షులు పిడికిటి వెంకటేశ్వర్లు, కంద్రా మాల్యాద్రి, ఉప్పుటూరి శ్రీనివాసరావు, ఉన్నం వీరాస్వామి పార్టీ నాయకులు చిలకపాటి మధుబాబు, బెజవాడ ప్రసాద్, గోచిపాతల మోషే, రెబ్బవరపు మాల్యాద్రి, షేక్ సలాం తదితరులు పాల్గొన్నారు.

బేస్‌బాల్ పోటీల్లో సత్తా చాటిన హేమలత..!

అంతర్జాతీయ పోటీల్లో స్పాన్సర్ కోసం ఎదురుచూపులు..

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు


పల్లికొండ హేమలత

బేస్‌బాల్ క్రీడలో అత్యంత ప్రతిభ ప్రదర్శించి జాతీయ స్థా యిలో అద్భుతంగా రాణించిన ఆణిముత్యం ప్రస్తుతం అంతర్జాతీయ పోటీలలో పాల్గొనేందుకు సాయం కోసం ఎదురుచూపులు చూస్తోంది. నిరుపేద కుటుంబంలో పుట్టి బేస్‌బాల్ పట్ల ఆసక్తితో జిల్లా స్థాయి నుంచి అంతర్జా తీయ స్థాయిదాకా ఎదిగి (టీం) పలు పతకాలు సాధించి న ఈమె ఆర్థిక స్తోమతలేక థాయ్ ల్యాండ్ లో జర గను న్న అంతర్జాతీయ బేస్‌బాల్ పోటీలకు స్పాన్సర్స్ కోసం ఎదురుచూస్తోంది.

నెల్లూరు రూరల్ మండలం అ ల్లీపురం గ్రామానికి చెందిన పల్లికొండ హేమలత పాఠశా ల వయస్సులోనే బేస్బాల్ ఆటపై మక్కువ చూపింది.బేస్‌బాల్ క్రీడలో తమ కుమార్తె హేమలతకు ఉన్న ఆసక్తిని గుర్తించిన తల్లిదండ్రులు లక్ష్మి, మల్లికార్జున్ లు తమ స్థా యికిమించి ప్రత్యేక శిక్షణ ఇప్పించారు. తల్లిదండ్రుల న మ్మకాన్ని వమ్ము చేయకుండా హే మలత బేస్బాల్ ఆట లో ఎక్కువసేపు సాధన చేస్తూ జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థా యిల్లో సత్తా చాటింది. ఈ మేరకు 37వ సీనియర్ జాతీ య బేస్‌బాల్ చాంఫియన్‌షిప్ అకాల్ కాలేజ్ కౌన్సిల్ శ్రీ మస్తువానా సబిబ్, సెమ్ సంగ్రూర్ ఈ టోర్నమెంట్ లో హేమలత పాల్గొన్నారు. 34వ సీనియర్ జాతీయ బేస్‌బాల్ చాంఫియన్‌షిప్ కర్నూల్, నంద్యాల జిల్లా ఎ స్పీజి గ్రౌండ్స్‌లో జరిగిన పోటీలలో, సీనియ ర్ జా తీయ బేస్‌బాల్ చాంపియన్‌షిప్లఫ్లీ ప్రొఫెషనల్ యూనివర్సిటీ (పంజాబ్) జీటీ రోడ్ ఫగ్వాడా జాలంధ ర్, పంజాబ్‌లో జరిగిన పోటీలలో, 35వ స్కూల్ గేమ్స్ 2019-20 సాఫ్ట్‌బాల్ కడప, ఎపి సాఫ్ట్‌బాల్ చాం పియన్ షిప్ మొదటి స్థానంలో నిలిచి కాంస్య పతకం సాధించింది. కడపలో జరిగిన 65వ జాతీయ స్కూల్ సాఫ్ట్ బాల్ టోర్నమెంట్లో (2029-20)లో ప్రథమ స్థానంలో ని లవడంతో టీంకు గోల్డ్ మెడల్ ను డిక్లర్ చేయడం జరి గింది. తెలంగాణ రాష్ట్రం కరీంనగర్ స్వశక్తి కాలేజ్ ఆ ఫ్ జూనియర్ జాతీయ బేస్‌బాల్ చాంపియన్‌షిప్ బి.ఆర్. అంబేద్కర్ స్టేడియంలో జరిగిన 28వ జాతీయ బేస్బాల్ ఆటలో హేమలత పాల్గొనడం జరిగింది. ఈ మేరకు హే మలత గత 7 సంవత్సరాలుగా సాఫ్ట్‌బాల్, బేస్బాల్ ఆ టలలో రాణిస్తూ అందరి అభినందనలు అందుకొంటూ వస్తోంది. అంతేకాకుండా సీనియర్ బేస్‌బాల్ ఏసియన్ కప్ భారతదేశంలో జరగ బోతున్న టోర్నమెంట్‌లో కూడా హేమలత పాల్గొనబోతుంది, అందు కోసం ఏప్రిల్ 23 నుంచి 29 వరకు బ్యాంకాక్, థాయ్లాండ్ తదితర దేశా ల్లో అంతర్జాతీయ స్థాయిలో జరగనున్న బేస్బాల్ పోటీ లలో పాల్గొనే అద్భుతమైన అవకాశం హేమలతను వె ధుక్కొంటూ వచ్చింది. కానీ అందుకోసం దాదాపుగా 2.50 నుంచి 5 లక్షల రూపాయల వరకు ఖ ర్చును హే మలత భరించాల్సి వుంది. అయితే అంత ఆర్థిక స్తోమ త లే కపోవడంతో హేమలత నానా అవస్థలు ఇబ్బందు లు ఎదుర్కొంటోంది. దాతలు ముందుకొచ్చి తమ బిడ్డ కు తోడుగా నిలవాలని తల్లిదండ్రులు లక్ష్మి, మల్లికార్జున్ (7842141534)లు విజ్ఞప్తి చేస్తున్నారు. దాతలు పెద్ద మనస్సుతో ప్రోత్సహించాల్సిన అవసరముంది.

ల్యాబ్ టెక్నీషియన్లు సమయపాలన పాటించాలి

ప్రజాశక్తి-నెల్లూరు

జిల్లా వైద్య ఆరోగ్యశాఖలో పనిచేస్తున్న ప్రతి ల్యాబ్‌టెక్నీషియన్ విధిగా సమయాపాలన పాటించాలని, ఎఫ్ఆర్ఎస్ నమోదు చేయాని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టరు వి.సుజాత సూచించాచరు. గురువారం నగరంలోని డిఎంఅండ్‌హెచ్ఒ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో పనిచేస్తున్న ల్యాబ్ టెక్నీషి యన్లకు నెలవారి సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి వి .సుజాత, అడిషనల్ డి .ఎం. హెచ్. ఓ ,ఎస్ కె. ఖాదర్ వలి, జిల్లా మలేరియా అధికారి ఇ. హుసేనమ్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ వైద్య ఆరోగ్యశాఖ నిర్ధేశించిన లక్ష్యాలు సాధించిన ప్రగతిపై సమీక్ష నిర్వహించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టరు వి.సుజాత ల్యాబ్ టెక్నిషియన్లనుద్దేశించి మాట్లాడుతూ పిహెచ్సి పరిధిలోని ల్యాబ్లలో 63 రకాల పరీక్షలను సకాలంలో సక్రమంగా నిర్వహించి ఫలితాలు అందజేసి ప్రజలకు మెరుగైన చికిత్సలు అందేటట్టు చూడాలని తెలిపారు. అనంతరం ల్యాబ్ టెక్నీషియన్లకు ల్యాబ్ రిజిస్టర్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో అడిషనల్ డిఎంహెచ్ఒ మాట్లాడుతూ క్షయ వ్యాధి నిర్ధారణ పరీక్షలను కచ్చితంగా నిర్వహించి నిర్దేశిత లక్ష్యాల ప్రకారము నిశ్చయ్ పోర్టల్లో పొందుపరచాలన్నారు. జిల్లా మలేరియా అధికారిణి ఇ. హుసేనమ్మ మాట్లాడుతూ ల్యాబ్ టెక్నీషియన్ అందరూ నిర్దేశించిన లక్ష్యాల ప్రకారం రక్త నమూనాలు సేకరించి సరియైన ఫలితాలను సకాలంలో అందజేయాలని, అందరికీ లేబ్ రికార్డ్సు ల్యాబ్ సామాగ్రి అందజేశారు. సహాయ మలేరియా అధికారి వి. నాగార్జున రావు మాట్లాడారు. జిల్లా వ్యాధి నిరోధక టీకాలు అధికారి ఉమామహేశ్వరి ,మలేరియా ఆఫీస్ సిబ్బంది,జిల్లా ల్యాబ్ టెక్నీషియన్లు పాల్గొన్నారు.



విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-నెల్లూరు

ఎంతో ప్రతిష్టాత్మకమైన నేషనల్ స్పేస్ సొసైటీ ఎన్ఎస్ఎస్ స్పేస్ సెటిల్మెంట్ కాంటెస్టు 2025కు హాజరైన ఇథాకా ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థులు అత్యంత ప్రతిభను చూపి వరుసగా రెండు, మూడు స్థానాల్లో నిలిచి జిల్లా ఖ్యాతిని ప్రపంచ దేశాలల్లో చాటారని ఆ పాఠశాల చైర్మన్ ఎం.సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. గురువారం నగరంలోని ఇథాకా ఇంటర్నేషనల్ పాఠశాలలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మీడియాకు వివరాలు వెల్లడించారు. వరుసగా మూడో సంవత్సరం ఈ అవార్డులను తమ పాఠశాల విద్యార్థులు సొంతం చేసుకోవడం సంతోషకరంగా ఉందన్నారు. ఈ పోటీలకు 30 దేశాలకు చెందిన 29 వేల మంది విద్యార్థులు హాజరయ్యారన్నారు. ఇథాకా ఇంటర్నేషన్ స్కూల్‌కు చెందిన ముగ్గురు విద్యార్థులు హాజరు కాగా ఇద్దరు అవార్డులను సొంతం చేసుకున్నారన్నారు. గ్రేడ్-10 విభాగంలో మన్నూరు మహిక్షిత్ రెడ్డి అత్యుత్తమ ప్రాజెక్టును ప్రవేశపెట్టి ప్రపంచ స్థాయిలో రెండవ స్థానాన్ని సొంతం చేసుకున్నారన్నారు. గ్రేడ్-8 విభాగంలో మొహమ్మద్ అమాన్ ఒక వినూత్నమైన ప్రాజెక్టు నాటిలస్ ప్రదర్శించి ప్రపంచ స్థాయిలో మూడవ స్థానంలో నిలిచారన్నారు.ఈ సందర్భంగా వారిని అభినందించారు. తమ పాఠశాలలో విద్యార్థులకు విద్యా బోధన చేయడంతోపాటు , వారి ఆలోచనలను, మేధాశక్తిని గుర్తించి ప్రోత్సహిస్తు పోటీ పరీక్షల్లో పాల్గొనే విధంగా శిక్షణ ఇస్తున్న అధ్యాపకులు జిఎం జీవన్, అకడమిక్ డైరెక్టర్ రాణి, ప్రిన్సిపల్ శోభన లక్ష్మినారాయణన్ అభినందించారు.



మాట్లాడుతున్న ఎం.సుబ్రహ్మణ్యం

'ఒవెల్' స్కూల్ వార్షికోత్సవం

ప్రజాశక్తి -నెల్లూరు డెస్క్ : అన్నమయ్య సర్కిల్ శ్రీనగర్ వద్ద నున్న ఓవెల్ ఐసిఓ స్కూల్లో గురువారం సింటిలేషన్స్ పేరుతో వార్షికోత్సవ వేడుకలు నిర్వహించారు. ముఖ్య అతిథులుగా పాఠశాల, కళాశాల డైరెక్టర్ ఆర్. వేణు,సిఇఓ ప్రమీల,ప్రిన్సిపాల్ రమణనాయుడు పాల్గొన్నారు. దీపప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. నాలుగో తరగతి నుంచి తొమ్మిదో తరగతి వరకు 600 పైగా విద్యార్థులు భరతనాట్యం, కూచిపూడి ,జానపద గేయాలు, నాటకాలు, మిమిక్రీలు కరాటీ, ఏకపాత్రాభినయం మొదలైన వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలతో ఆడిపాడారు. వివిధ రకాల పరీక్షల్లో, ఆటలలో ప్రథమ స్థానం వచ్చిన విద్యార్థులకు మెడల్స్ సర్టిఫికెట్స్ బహుమతిగా అందించారు. డైరెక్టర్ వేణు మాట్లాడుతూ చిన్నారులు వివిధ రాష్ట్రాల వేషభాషలను సంప్రదాయలను కళ్ళకు కట్టినట్లు చూపించారన్నారు. ప్రిన్సిపాల్ యు.రమణ నాయుడు మాట్లాడుతూ భారతదేశం సాంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు మర్చిపోకూడదని సూచించారు. జియం. మహదేవయ్య, ఈడి. బాలు, ఇన్‌ఛార్జి రహమతున్నిషా,కన్వీనర్ నాగలక్ష్మి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



సూచనలు తప్పక పాటించాలి

ప్రజాశక్తి-కోవూరు:మండలంలోని గంగవరం గ్రామంలో వరి పంట కోసిన తర్వాత సాగు చేసిన పెసర పంటను ఆత్మ ప్రాజెక్టు డైరెక్టర్ జి. శివనారాయణ ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వ విద్యాలయ శాస్త్రవేత్తలు డాక్టర్ కిరణ్‌కుమార్‌రెడ్డితో కలిసి నిశిత పరిశీలన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం పంట పూత దశ నుంచి కాయ అభివృద్ధి చెందేలా ఉందని, ఈ సమయంలో అక్కడక్కడ పొగాకు లద్దె పురుగు, పల్లాకు తెగులు ఆశించి ఉన్నాయన్నారు. వీటి నివారణకు గానూ 5 కేజీల తవుడు, అరకేజీ బెల్లం పులియబెట్టి సాయంత్రం వేళల్లో అరలీటర్ క్లోరిపైరిఫాస్‌తో కలిపి దానిని ఉండలుగా చేసి పొలంలో చల్లుకోవాలన్నారు. ముఖ్యంగా పల్లాకు తెగులు ఆశించిన మొక్కలను పీకి నాశనం చేయాలన్నారు. ఎకరాకు 10 చొప్పున పసుపు రంగు జిగురు అట్టలను పైరు కంటే అరడుగు ఎత్తులో ఉంచిన ఎడల తెల్ల దోమల ఉధృతిని తగ్గించవచ్చన్నారు. ఈదోమల నివారణకు ఇసుక మీథైల్ 0.2 గ్రాములు లీటర్ నీటికి కలిపి పిచికారి చేసుకోవాలన్నారు. ఇటువంటి పంటలను సాగు చేసే రైతులు తప్పకుండా వ్యవసాయ శాఖ ఇచ్చిన సూచనలు పాటించాలన్నారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిణి ఇందిరావతి, వ్యవసాయ సహాయకులు ఉన్నారు.

మొదటి ఇంటర్మీడియట్ ప్రవేశాలు ప్రారంభం

ప్రజాశక్తి-బిట్రగుంట: బోగోలు మండలం, బిట్రగుంట ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏప్రిల్ ఏడవ తేదీ నుండి ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ప్రవేశాలు ప్రారంభిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి శ్రీనివాసరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ మొదటి సంవత్సరం ఇంటర్మీడియట్ కోర్సులలో రెగ్యులర్ గ్రూపులు ఎంపిసి, బైపిసి, సి.ఇ.సి, హెచ్.ఇ.సి,ఒకేషనల్ గ్రూప్ ఎలక్ట్రికల్ టెక్నీషియన్స్ (ఇటి)లో అడ్మిషన్లు జరుగుతున్నట్లు తెలిపారు. రెగ్యులర్ గ్రూపులతోపాటు కాంబినేషన్లో ఎం, బైపిసి, ఎం,ఇసి గ్రూపుల కూడా చదువుకొనేటట్లు ఈ విద్యా సంవత్సరం నుండి అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. ద్వితీయ సంవత్సరం ఇంటర్మీడియట్ తరగతులు ఈనెల ఒకటవ తేదీ నుండి ప్రారంభమయ్యాయన్నారు. విద్యార్థిని, విద్యార్థులకు మంచి భవిష్యత్తు కోసం ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ కళాశాలలో చేర్పించాలని, కార్పొరేట్ కళాశాలలకు దీటుగా ఉన్నత విద్యను ప్రభుత్వ కళాశాలలో అందిస్తున్నామని సూచించారు. ప్రభుత్వ కళాశాలలో విద్యార్థినీ,విద్యార్థులకు ఉచిత మధ్యాహ్న భోజనంతోపాటు టెస్ట్ బుక్స్, నోట్ పుస్తకాలు, ల్యాబ్ రికార్డులు, నీట్, జే,ఈ,ఈ పరీక్షలకు మెటీరియల్ అందించనున్నట్లు తెలిపారు. ప్రభుత్వ కళాశాలలో అడ్మిషన్ల కోసం కళాశాల ప్రిన్సిపల్‌ను సంప్రదించాలని పేర్కొన్నారు.

పొగాకు పంటకు గిట్టుబాటు ధర కల్పించాలి

ప్రజాశక్తి-మర్రిపాడు: రైతులు ఆరుగాలం పండించిన పొగాకు పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి, డిసి పల్లి పొగాకు బోర్డు రైతు సంక్షేమ సంఘం అధ్యక్షులు మాలెపింగయ్య డిమాండ్ చేశారు. గురువారం ఆయన డిసిపల్లి పొగాకు వేలం కేంద్రాన్ని సందర్శించి ధరలను పరిశీలించి వేలం కేంద్రం అధికారులతో, రైతులతో మాట్లాడారు. పొగాకు వేలం ప్రారంభించిన రోజు గరిష్ఠ ధర రూ 280, కనిష్ట ధర రూ.235 నమోదయ్యాయన్నారు. పొగాకు ధరలు దిగజారుతున్నాయన్నారు. గడచిన సంవత్సరం పొగాకు కేజీ ధర రూ. 350 ఉంటే ఈ ఏడాది రూ.280 ఉందన్నారు. సగటు ధర రోజు రోజుకు తగ్గుతుందన్నారు. ఓ పక్క ఆ రైతులకు ఉత్పత్తి ఖర్చులు పెరిగినప్పటికీ గతం కన్నా రేట్లు తగ్గించడం అనేది దుర దృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పించడం కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు, బోర్డు ఉన్నతాధికారులు కలుగజేసుకొని రైతులను ఆదుకోవాలని కోరారు.



వాటర్ ప్లాంట్ ప్రారంభం

ప్రజాశక్తి-కలిగిరి: మండలంలోని ఎరుకల రెడ్డి పాలెం లో షేక్ మస్తాన్ నూర్జహాన్ దంపతులచే సొంత నిధులతో నిర్మాణం చేసిన మినరల్ అమృత వాటర్ ప్లాంట్‌ను ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ ప్రవీణ దంపతులు గురువారం ప్రారంభించారు.అదేవిధంగా అదే గ్రామంలో అభయ ఆంజనేయస్వామి విగ్రహ ఏర్పాటుకు ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ప్రవీణ దంపతులు భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉన్న ఊరు కన్నతల్లి ని మరువకూడదన్న దృఢ సంకల్పంతో, అందరు బాగుండాలి అందులో మనం ఉండాలి అనే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నినాదంతో, తమిళనాడు రాష్ట్రం లో ఉన్న చెన్నైలో స్థిరపడి పుట్టిన ఊరి రుణం తీర్చుకునేందుకు సొంత గ్రామంలో షేక్ మస్తాన్ నూర్జహాన్ దంపతులు తమ సొంత నిధులతో వాటర్ ప్లాంట్ ను, అభయాంజనేయ స్వామి విగ్రహాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయ మన్నారు. వారు చేస్తున్న సేవలను కొనియాడి ప్రశంసించారు. షేక్ మస్తాన్ నూర్జహాన్ దంపతులు ఘన స్వాగతం పలికారు. శాలువాలు పూల మాలలతో ఘనంగా సన్మానించారు.కార్యక్రమంలో కావలి మాజీ ఎమ్మెల్యే వంటేరు వేణుగోపాల్ రెడ్డి, కలిగిరి మండల కన్వీనర్ బిజ్జం వెంకటకృష్ణారెడ్డి, మండల నాయకులు, గ్రామ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

వార్డు సభ్యుల ఫిర్యాదుపై విచారణ

ప్రజాశక్తి-కోవూరు:స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో గురువారం కోవూరు ఇఒపిఆర్‌డి శ్రీనివాసులు, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావులపై కోవూరు పంచాయతీకి సంబంధించిన వార్డు సభ్యులు జిల్లా పంచాయతీ అధికారికి ఇచ్చిన ఫిర్యాదుపై విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్డు సభ్యులు కొంతమంది వీరిరువురిపై ఇచ్చిన ఫిర్యాదు మేరకు ప్రస్తుతం విచారణ చేపట్టామన్నారు. వారిచ్చిన పిర్యాదుకు సంబంధించి పూర్తిస్థాయిలో ఆ ఫిర్యాదుకు సంబంధించిన ఆధారాలు లేవన్నారు. మొత్తమ్మీద వారిరువురి నుంచి వార్డు సభ్యులు ఇచ్చిన ఫిర్యాదులకు సం బంధించిన అంశాలపై మాట్లాడి వారి దగ్గర లిఖితపూర్వకంగా తీసుకోవడం జరిగిందన్నారు. మొత్తం నివేదికను జిల్లా పంచాయతీ అధికారి దృష్టికి తీసుకెళతామన్నారు. ఈ విచారణ సందర్భంగా కార్యాలయం లోపల ఎవరినీ రానివ్వకుండా సుదీర్ఘంగా విచారణ జరపడం గమనార్హం. ఈ విచారణలో జెడ్‌పిటిసి సభ్యురాలు శ్రీలత, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు నరసింహులురెడ్డి, వార్డు సభ్యులు అనూప్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

కొనసాగుతున్న కార్మికుల నిరసనలు

ప్రజాశక్తి-కోవూరు:మండలంలోని పడుగుపాడు పంచాయతీ పరిధిలోని ఆర్‌టిసి జోనల్ వర్క్ షాప్లో గురువారం సైతం నేషనల్ మజ్దూర్ యూనియన్ నాయకులు ఎర్ర బ్యాడ్జీలు ధరించి తమ నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్‌టిసి గ్యారేజ్లో నెలకొన్న సమస్యలపై ఎన్నో సార్లు వినతిపత్రాలు ఇచ్చినా అవి పరిష్కారం అవుతున్న దాఖలాలు లేవు. కొంతమంది అధికారులు సూపర్‌వైజర్లు, కక్ష సాధింపు చర్యలు చేపడుతున్నారన్నారు. గ్యారేజీలో ఉద్యోగ విరమణ చేస్తున్నా మరలా ఆ పోస్టులను భర్తీ చేస్తున్న దాఖలాలు లేవన్నారు. ఈహెచ్ఎస్ వైద్య సదుపాయం సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగ కార్మికులు అత్యవసర సమయాల్లో వైద్యం సక్రమంగా అందక ఇబ్బందులు పడుతున్నారన్నారు. దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న మెడికల్ బిల్లుల చెల్లింపు విషయంలో ప్రభుత్వం వెంటనే న్యాయం. చేయాలన్నారు. కార్యక్రమంలో నేషనల్ మజ్దూర్ యూనియన్ అసోసియేషన్ నాయకులు ఎల్లయ్య, తదితరులున్నారు.


నిరసన తెలుపుతున్న కార్మికులు

మహిళలు అప్రమత్తంగా ఉండాలి


ప్రజాశక్తి-బిట్రగుంట:వేసవిని దృష్టిలో ఉంచుకొని ఆరుబయట నిద్రిస్తున్న మహిళలు అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ బొజ్జ నాయక్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎండాకాల సమయంలో ఆరుబయట నిద్రించే సమయంలో మహిళలు బంగారు ఆభరణ వస్తువులను జాగ్రత్తగా లాకర్లో భద్రపరుచుకోవాలన్నారు. బంగారు వస్తువులను సేఫ్టీ లాకర్లలో గాని బ్యాంకుల్లో ఉంచడం మంచిదన్నారు.ఆరు బయట నిద్రించేటప్పుడు ఇంటికి తాళాలు జాగ్రత్తగా వేసుకోవాలని తెలిపారు. మార్కెట్లో అలారం తాళాలు అమ్ముతున్నారన్నారు. అలారం తాళాలు వేసుకోవడం వల్ల దొంగతనం చేయడం కుదరదని, ఇంటికి ముందు వెనక భాగాల్లో సీ,సీ కెమెరాలు అమర్చడం ద్వారా దొంగతనాలను అరికట్ట వచ్చునని తెలిపారు. ఎండాకాలం సెలవుల్లో ప్రజలు ఊర్లకు వెళ్ళేటప్పుడు సమాచారాన్ని పోలీస్ స్టేషన్లో తెలిపితే ఆ ఇంటిపై పోలీస్ నిఘా ఏర్పాటు చేస్తామని తెలిపారు. రైతులు రోడ్లపై ఆరబోసిన ధాన్యం పట్ల వాహనదారులు అప్రమత్తంగా ఉండాలని, అతివేగం ప్రమాదకరమని రాత్రి సమయంలో వాహనదారులు జాగ్రత్తలు పాటించకుంటే ప్రాణానికే ప్రమాదమని సూచించారు. అనుమానిత వ్యక్తులు గ్రామంలో సంచరిస్తుంటే వెంటనే పోలీస్ స్టేషన్ నెంబర్ 08626-246233, మొబైల్ నెంబర్ 9440796338 నెంబరుకు వెంటనే సమాచారాన్ని అందించాలని తెలిపారు.

బాట కోసం బెదిరింపులు..

“ప్రాణహాని ఉందని తల్లీ కొడుకుల ఆందోళన

“ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం

స్థానిక మండలంలోని జొన్నవాడ గ్రామంలో గతంలో పేదలకు కేటాయించిన 32 ఎకరాల మిగులు భూములలో సన్నకారు రైతులు సాగు చేస్తున్నారు. నెల్లూరుకు చెందిన వ్యక్తి స్థానిక రైతు నుంచి కొనుగోలు చేసి చేపలగుంటలను సాగు చేస్తున్నాడు. తన సాగు చేస్తున్న చేపలగుంటలకు చికెన్ వ్యర్థాలను తీసుకెళ్లేందుకు బాటకావాలని గత కొంతకాలంగా తల్లీ కొడుకులను బెదిరింపులకు గురి చేస్తున్నాడని కందికట్టు మధు గురువారం విలేకరుల సమావేశంలో తెలిపారు. కరోనా సమయంలో తన తండ్రి చనిపోవడంతో జీవనాధారం లేక తనకున్న 40 సెంట్లు భూమిలో బర్రెలను పెంచు కుంటూ మధు జీవనం సాగిస్తున్నాడు. తన పొలం పక్కన 3 ఎకరాలలో చేపలు సాగు చేస్తున్న వ్యక్తి తన పొలంలోకి చికెన్ వ్యర్థాల వాహనాలకు దారి ఇవ్వమని లేకుంటే తన మీ ఇద్దరిని రౌడీలతో


మాట్లాడుతున్న బాధితులు

కొట్టిస్తానని నిత్యం బెదిరిస్తూ ఉండేవాడు.చేపల గుంట పైనున్న గట్టు పైన ఉన్న గడ్డి నంత కోసి తన పొలంలో బర్రెల మేత కోసం పండిస్తున్న పంట పై వేస్తున్నాడని ఇదేమిటని అడిగితే ఆ వ్యక్తి తండ్రి మద్యం సేవించి తనను కొట్టేందుకు సిద్ధపడుతున్నాడని మధు ఆవేదన వ్యక్తం చేశారు. అతని వల్ల తనకు తన తల్లికి ప్రాణహాని ఉందని కోవూరు ఎమ్మెల్యే వేమి రెడ్డి ప్రశాంతి రెడ్డి పోలీసుల సహకారంతో మమ్మల్ని రక్షించాలంటూ తల్లీ కొడుకులు ఆరోపిస్తున్నారు. 32 ఎకరాల ప్రభుత్వ భూములలో అక్కడ 32 మంది రైతుల


మాట్లాడుతున్న పెంచలయ్య

ఉండగా అందరితో ఆయన దురుసుగా ప్రవర్తిస్తున్నాడు.ప్రవర్తన సరిగా లేదని చేపలగుంటల సాగు వల్ల చుట్టుపక్కల ఉన్న రైతులందరూ ఇబ్బం దులకు గురవుతున్నారు. చేపలగుంటల సాగును అధికారులు వెంటనే నిలిపివే యాలని సిపిఎం తరపున తంబి రమణయ్య డిమాండ్ చేశారు. చికెన్ వ్యర్థాలు కళ్యాణ్ గుంటలకు తరలించే క్రమంలో దుర్వాసన భరించలేకపోతున్నామని వెంటనే సంబంధిత అధికారులు వాహనాలను అడ్డుకోవాలని అక్కడి రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

“సర్పంచ్ కందికట్టు పెంచలయ్య వివరణ

“నెల్లూరు నగర వాసి

కళ్యాణ్ బుధవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి నా పొలాన్ని అతనికి అమ్మినట్టుగా, అతని పొలానికి నేను దారి ఇవ్వకుండా నేను దౌర్జన్యానికి పాల్పడినట్లు తనపై అసత్య ప్రచారాలు చేయడం జరిగిందన్నారు.ఆర్థిక సమస్యల కారణంగా జొన్నవాడ గ్రామంలోని భవానమ్మకు 3 సంవత్సరాల క్రితం పొలం అమ్ముకు న్నాను.నా పొలాన్ని ఆమెకు విక్రయిం చేటప్పుడు అందరి లాగానే గణాల ద్వారానే దారి ఉంటుందని ఆమెకు తెలియ జేశాను.కళ్యాణ్ కు నేను అమ్మలేదు అతనికి నాకు ఎటువంటి సంబంధాలు లేవు. గ్రామంలో టిడిపి సర్పంచ్ గా ఉన్న నన్ను వైసిపి నాయకుల సహాయం తీసుకుని నాపై నిందలుమోపి నన్ను భయభ్రాంతులకు గురి చేస్తే కళ్యాణ్ పొలంలోకి దారి వేయిం చుకునేందుకు సులువుగా ఉంటుందని అతని ప్రయత్నం. అందుకు నేను భయపడలేదని వైసిపి నాయకుల సహ కారంతో విలేకరుల సమావేశం నిర్వహించి తనపై తప్పుడు ప్రచారాలు చేయడం సరికాదని మండిపడ్డారు. ఇకపైన తనపై ఎటువంటి తప్పుడు ప్రచారాలు చేసిన సహించేది లేదన్నారు.

పిఎం సూర్య ఘర్‌తో ఆర్థిక స్వావలంబన

ప్రజాశక్తి-మర్రిపాడు

మర్రిపాడు డిసి పల్లి లోని విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పిఎం సూర్య పథకాన్ని కలెక్టర్ ఒ ఆనంద్ పరిశీలించారు. సూర్య ఘర్ పథకాన్ని ఏర్పాటు చేసుకున్న ఇంటి యజమానితో కలెక్టర్ మాట్లాడి ప్రస్తుత విద్యుత్ ఛార్జీల వివరాలను అడిగి తెలుసుకున్నారు. సూర్య ఘర్ పథకం ద్వారా అధిక రాయితీతో తక్కువ పెట్టుబడితో ఉచితంగా సౌర విద్యుత్తును పొందవచ్చన్నారు. కుటుం బాలకు ఆర్థిక చేయూత లభించడంతోపాటు పర్యావరణ సమస్యలకు చెక్ పెట్టొచ్చని చెప్పారు . కేంద్ర ప్రభుత్వం సబ్సిడీ ద్వార అందిస్తున్న ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకొని భావి తరాలకు ఆరోగ్యకర పర్యావరణాన్ని వారసత్వ సంపదగా అందిద్దామని పిలుపునిచ్చారు.రూ.2 లక్షల విలువైన మూడు సోలార్ ప్యానల్ ను రూ.78 వేల రాయితీ ఇంటిపై ఏర్పాటు చేసుకోవచ్చన్నారు. లబ్ధిదారుని వాటా రూ.20వేలు పోను మిగిలిన మొత్తాన్ని బ్యాంకులు తక్కువ వడ్డీతో రుణం అందిస్తాయన్నారు. అనంతరం డిసి పల్లి చెరువు కట్ట వద్ద పశువుల నీటి తొట్టెలకు శంకుస్థాపన చేశారు. ఉపాధి హామీ


మాట్లాడుతున్న కలెక్టర్ ఆనంద్

కూలీలతో మాట్లాడి పని వివరాలు కూలీలకు పడుతున్న వేతనాలు గురించి అడిగి తెలుసుకున్నారు. వేసవి దృష్ట్యా కూలీలు జాగ్రత్తలు తీసుకొని పనులు చేసుకోవాలని తెలియజేశారు. అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించి పిల్లలకు అందుతున్న పౌష్టికాహారం గురించి అడిగి తెలుసుకుని వర్కర్లకు పలు సూచనలు సలహాలిచ్చారు. రామానాయుడు పల్లి లో సిసి రోడ్డు నిర్మాణ పనులను కలెక్టర్ ప్రారంభించారు. కార్యక్రమంలో మండల అధికారులు పాల్గొన్నారు.

కౌలు రైతులకు నూతన చట్టం తేవాలి

ప్రజాశక్తి-కావలి:ఎన్నికల సందర్భంగా కూటమి నాయకులు కౌలు చట్టం తేస్తామని హామీ ఇచ్చారని ఇంత వరకు అచరణలోకి తీసుకురాలేదని ఏపి కౌలు రైతు సంఘం పిలుపు మేరకు గురువారం బుడమగుంట సచివాలయం సిబ్బందికి ఏపి రైతు సంఘం జిల్లా నాయకులు బలిజేపల్లి వేంకటేశ్వర్లు వినతి పత్రం అందజేశారు. రైతులు పండించిన పంటను కొనుగోలు కేంద్రాల్లో అమ్ముకునే పరిస్థితి లేదని, కౌలు రైతులకు నూతన చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన పార్మర్ రిజిస్టర్లో కూడా కౌలు రైతులను నమోదు చేయడంలేదన్నారు. పార్మర్ రిజిస్టర్‌లో నమోదన రైతులకు మాత్రమే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేసే వ్యవసాయ ఉద్యాన పిఎం కిసాన్, అన్నదాత సుఖీభవ పథకాలు బ్యాంక్ లు జారీ చేసే సున్నా వడ్డీ పంట రుణాలు వర్తిస్తాయని చెప్పుతున్నారన్నారు. ఆత్మహత్యలు చేసుకున్న కౌలు రైతులకు గుర్తింపు కార్డులు లేకపోయిన పంచనామా రిపోర్ట్ అధారంగా భాధిత కుటుంబానికి రూ.10 లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లించి ఆదుకోవాలన్నారు. అన్నదాత సుఖీభవ పథకం కింద భూమి లేని ప్రతి కౌలు రైతుకూ రూ. 20 వేలు అందించాలన్నారు. ప్రకృతి విపత్తులు సంభవించి, పంటలు దెబ్బతిన్నప్పుడు ఇచ్చే బీమా పరిహారాలు ఇన్‌పుట్ సబ్సిడీలు కౌలు రైతులకు అందించాలన్నారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలు అదికారంలోకి వచ్చిన తర్వాత వాగ్దానం తక్షణమే అమలు చేయాలని కోరారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు దమ్ము దర్గాబాబు, నారాయణ స్వామి, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.


వినతిపత్రం సమర్పిస్తున్న రైతు సంఘం నాయకులు

సమగ్ర దర్యాప్తు చేస్తాం

ప్రజాశక్తి-ఇందుకూరుపేట: సమగ్ర దర్యాప్తు చేసి దరువు సమస్యను పరిష్కరిస్తామని ఇందుకూరుపేట తహశీల్దార్ కృష్ణ ప్రసాద్ తెలిపారు. వివరాల్లోకి వెళితే మండలంలోని సోమరాజు పల్లి రెవెన్యూ పంచాయతీ పరిధిలోని నరసాపురం పార్వతమ్మ దొరువు ఆక్రమణకు గురైందన్న ఫిర్యాదు మేరకు గురువారం రెవెన్యూ కార్యాలయంలో రెవెన్యూ కోర్టు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులను ,అక్రమితదారులను విచారించారు. ఆక్రమిత దొరువుకు సంబంధించిన పత్రాలను పరిశీలించారు. అనంతరం ఆయన పత్రిక విలేకరులతో మాట్లాడుతూ గతంలో దొరువు పట్టా భూమిగా ఉండడంవల్ల చుట్టుపక్కల ఉన్న రైతులకు నోటీసులు జరీ చేసి, ఇరువురిని పిలిపించి సంబంధిత ఆధారాలను స్వీకరించామన్నారు.గతంలో సదరు భూమి ఎవరికి క్రయవిక్రయాలు జరిగినవి అని ఆరా తీయడం జరిగిందన్నారు. ఎకరా ఉన్న దొరువు నేడు కేవలం 32 సెంట్లుగా ఉందనీ గ్రామస్తుల పలు ఫిర్యాదు మేరకు విచారించి ఈరోజు తొలి వాయిదా వేయడం జరిగిం దన్నారు. రెండవ రెవెన్యూ సదస్సు ఏప్రిల్ 17వ తేదీ జరుగుతుందని, ఇరువురికి నోటీసులు పంపుతామని, మరికొన్ని రికార్డులు పరిశీలించి సమస్యను పరిష్కరిస్తామన్నారు.

ఆర్థిక సాయం అందజేత

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ :ఆత్మకూరు మున్సిపాలిటీ పరిధిలో ఇటీవల మృతి చెందిన రెండు కుటుంబ సభ్యులకు శ్రీ సాంబశివ చారిటబుల్ ట్రస్ట్ అధినేత, నిత్యాన్నదాత శ్రీ కంచి పరమేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో ఒక్కొక్కరికి రూ. 10 వేలు వంతున మొత్తం 20 వేలు నగదును దాతృత్వం చేశారు.సంవత్సరం పైగా ఆత్మకూరు పట్టణంలో మృతి చెందిన ప్రజలకు, వారి కర్మకాండల ప్రక్రియ కోసం ఆర్థిక సహాయం కార్యక్రమం ఆత్మకూరు పట్టణంలో నిర్విరామంగా కొనసాగుతుంది.ఈ సందర్భంగా పరమేశ్వర రెడ్డి మాట్లాడుతూ మీ కుటుంబాలకు నేనెప్పుడూ అండగా ఉంటానని భరోసా కల్పించాడు. లబ్ధి పొందిన కుటుంబ సభ్యులు మాట్లాడుతూ ఈనాడు ఆత్మకూరు ప్రభుత్వ వైద్యశాలలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో ఎందరో పేదవారి ఆకలిని తీరుస్తూ అదే కాకుండా మాకు రూ.10వేలు దాతృత్వం చేసిన నిత్యన్నదాత శ్రీ కంచి పరమేశ్వర రెడ్డికి తమ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.


ఆర్థిక సాయం అందజేస్తున్న దృశ్యం

మతిస్థిమితం లేని మహిళకు ఆదరణ

ప్రజాశక్తి-బిట్రగుంట:బోగోలు మండలం, కడనూతల గ్రామంలో మతిస్థిమితం లేకుండా తిరుగుతున్న హైమావతి మహిళను స్థానిక సచివాలయం సిబ్బంది, అంగన్ వాడీ సిబ్బంది ద్వారా తెలుసుకున్న ముంగమూరు భవాని ఎడ్యుకేషనల్ సొసైటీ స్వచ్ఛంద సేవాసంస్థ డైరక్టర్ డాక్టర్ సింహాద్రి రావు, భవానిలు ఆ మహిళను గురువారం చేరదీసి ఆదరణ కేంద్రంలో ఆదరణ కల్పించారు. ఈ సందర్భంగా సింహాద్రి రావు మాట్లాడుతూ మతి స్థిమితం లేని మహిళను ఆదరణకేంద్రంలో చేర్చుటకు సహకరించిన బిట్రగుంట ఎస్ఐ భోజ్యానాయక్ ,మహిళా పోలీసు జయశ్రీ ,అంగన్ వాడీ టీచర్ బాల త్రిపుర సుందరి, నిర్మలలకు కృతజ్ఞతలు తెలుపుతు న్నానన్నారు. త్వరలో హైమావతి వివరాలు తెలుసుకొని తన వారితో పంపుతామని, అవసరమైతే వైద్యసహాయం అందిస్తామని తెలిపారు.


ఉపరాష్ట్రపతితో మాట్లాడుతున్న ఎంపి బీద

భారత ఉపరాష్ట్రపతితో బీద భేటి

ప్రజాశక్తి-కావలి: భారత ఉపరాష్ట్రపతి, రాజ్యసభ చైర్మన్ జగదీప్ ధన్కర్‌తో బుధవారం రాత్రి రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు యాదవ్ పార్లమెంటులో ఉప రాష్ట్రపతి కార్యాలయంలో భేటి అయ్యారు. ఆంధ్రప్రదేశ్ లో అమలయ్యే అనేక అభివృద్ధి, సంక్షేమ కార్య క్రమాలు, పోల వరం ప్రాజెక్టు పురోగతి, అమరావతిలో అభివృద్ధి కార్యక్రమాలు, గౌరవ ముఖ్యమంత్రి కొత్తగా ప్రారంభించిన “పి4 మోడల్: మార్గదర్శి – బంగారు కుటు ంబం” కార్యక్రమాలపై ఇరువురు చర్చించారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్ర బాబునాయుడు దార్శనికత, పరిపాలన దక్షత కలిగిన నాయకుడని, ఆయన పాలనలో ఆంధ్ర ప్రదేశ్ అభివృద్ధి చెందుతుందని ఉపరాష్ట్రపతి అన్నారు. ఉపరాష్ట్రపతి ఇచ్చిన సూచనలకు బీద మస్తాన్ రావు యాదవ్ ధన్యవాదాలు తెలిపారు.

సైబర్ నేరాలపై అప్రమత్తం

ప్రజాశక్తి-సీతారామపురం:మండలంలోని ప్రతి ఒక్కరూ సైబర్ నేరాలు పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ జి .శివకృష్ణారెడ్డి సూచించారు. ఫోన్ చేసి బ్యాంకు అధికారుల మంటూ మాట్లాడి రుణాలను ఇస్తామని చెప్పేవారిని నమ్మొద్దన్నారు. యువత విద్యార్థులు బెట్టింగ్ యాప్, నిషేధిత ప్లే కార్డ్స్, గేమింగ్ యాప్, ఐపిఎల్ బెట్టింగులకు దూరంగా ఉండాలన్నారు. ఆన్లైన్ గేమ్స్, బెట్టింగ్ లకు పాల్పడితే చర్యలు తప్పవన్నారు.

తప్పిన ప్రమాదం

ప్రజాశక్తి-వరికుంటపాడు:రెండు కార్లు ఢీకొని కారు డ్యామేజ్ అయిన ఘటన మండలంలోని భోగ్యం వారి పల్లి జాతీయ రహదారిపై గురు వారం చోటుచేసు కుంది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు.. కడప నుంచి విజయవాడకు వెళుతున్న కారును పామూరు నుండి నెల్లూరుకు వెళ్తున్న కారు ట్రాక్టర్‌ను క్రాస్ చేసింది.దీంతో ఎదురుగా వస్తోన్న కారును ఢీకొట్టింది. కారులో ప్రయాణిస్తున్న ప్రయాణికులు సురక్షితంగా బయటపడ్డారు.కారుకు డ్యామేజ్ కావడంతో హైవే సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని క్రేన్ సహాయంతో ఆ వాహనాన్ని రోడ్డు పక్కకు నెట్టి రాకపోకలకు అంతరాయం కలగకుండా చేశారు. అనంతరం వారి వివరాలను సేకరించి నమోదు చేసుకున్నారు.

ముగిసిన అంతర్జాతీయ సాంకేతిక సదస్సు

ప్రజాశక్తి- కోవూరు :మండలంలోని గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజినీరింగ్ కళాశాలలో గురువారం కళాశాల ఈసీఈ విభాగం ఎఐఎంఎల్ విభాగం సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ సాంకేతిక సదస్సు ముగిసింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె. సందీప్‌కుమార్ మాట్లాడుతూ గురు వారం కొన్ని సాంకేతిక పత్రాలను ఆన్లైన్లో పంపడం జరిగిందన్నారు. ఈ సదస్సులో పరిశోధకులు, అధ్యాపకులు పాల్గొని –పేపర్ ప్రజెంటేషన్ ద్వారా నూతన ఆవిష్కరణలకు శ్రీకారం చుట్టారన్నారు. ఈ కార్యక్రమంలో పంజాబ్ తపర్ యూనివర్శిటీ సీఎస్ఈ విభాగం అధ్యాపకులు డాక్టర్ రాజేంద్రకుమార్ రౌల్, కావలి విడ్స్ కాలేజీ నుంచి డాక్టర్ ఎస్. పెంచల రెడ్డి, విద్యానగర్ ఎన్బీకేఆర్ కాలేజీ నుంచి ఈసీ విభాగాధిపతి డాక్టర్ జి. హరినాథ్ రెడ్డి, కళాశాల డైరెక్టర్ డాక్టర్ జి. సుబ్బారావు పాల్గొని పలు సూచనలు చేశారు.

ఆలయ భూములకు వేలం

ప్రజాశక్తి-సంగం:సంగం లోని శ్రీ కామాక్షీదేవి సమేత సంగమేశ్వర స్వామి ఆలయంలో ఈఓ రఘురామయ్య సంగమేశ్వర స్వామి ఆలయ భూములకు బహిరంగ వేలం పాటను నిర్వహించారు.ఆలయానికి సంబంధించిన 32 ఎకరాల 61 సెంట్లకు వేలం పాటను నిర్వహించారు.పలువురు రైతులు డిపాజిట్లు చెల్లించి వేలం పాటలో పాల్గొన్నారు. వేలం పాట లో 2 లక్షల 45 వేల 700 ఆదాయం వచ్చినట్లు ఈఓ తెలిపారు. వచ్చిన ఆదాయాన్ని బ్యాంక్ లో డిపాజిట్ చేసి బ్రహ్మోత్సవాల నిర్వహణకు ఖర్చు చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.



పేద విద్యార్థినికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి-ఉదయగిరి :పట్టణంలోని నాగులు బావి వీధికి చెందిన ఎస్.కె సమన్ అనే బాలిక తల్లిదండ్రులను కోల్పోయి అనాథ స్థితిలో ఉందని గమనించిన పట్టణానికి చెందిన షకీరా అనే మహిళ ఆ బాలికను చేరదీసి అన్ని తానై కన్న బిడ్డల సంరక్షిస్తూ చూసుకుంటున్న నేపథ్యంలో ఆ బాలికకు చదువుకు ఆటంకం ఏర్పడడంతో తను చదువును కొనసాగించేందుకు మన ఫౌండేషన్ అధినేత రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి మన్నేటి వెంకటరెడ్డిని కోరారు స్పందించిన మన్నేటి సమన్ ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం చదువును కొనసాగించేందుకు తక్షణ సాయం కింద పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. సదరు విద్యార్థికి షుగర్, కిడ్నీ వ్యాధి ఉందన్న విషయం తెలుసుకొని ఆమెకు ప్రభుత్వ పరమైన సాయం అందించేందుకు స్థానిక శాసనసభ్యులు కాకర్ల సురేష్ సహకారం అవసరమని త్వరలో ఆయనను కలిసి విద్యార్థి విషయం తెలియజేస్తానన్నారు. భవిష్యత్తులో ఏదైనా అవసరమైతే సాయం అందించేందుకు ముందు ఉంటానని హామీ ఇచ్చారు. బాగా చదువుకోవాలని కోరారు. బాలిక సంరక్షకురాలు షకీరా బాలిక సమన్ మన్నేటి వెంకటరెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు.

హుండీలోని ఆదాయం లెక్కింపు

ప్రజాశక్తి-సంగం:సంగం లోని శ్రీ కామాక్షి దేవి సమేత సంగమేశ్వర స్వామి ఆలయంలో చైర్మన్ గునుపూడి గిరి ఆధ్వర్యంలో దేవాదాయ శాఖ అధికారులు ఆలయ హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని చేపట్టారు. డిసెంబర్ 4 నుండి ఏప్రిల్ 3 వరకు భక్తులు స్వామి అమ్మవార్లకు సమర్పించిన కానుకలను సిబ్బంది లెక్కించారు. ఆమేరకు ఆలయ హుండీలో భక్తులు 78 వేల 473 రూపాయలు నగదును కానుకలుగా సమర్పించినట్లు ఆలయ ఈఓ రఘురామయ్య తెలిపారు.నగదును బ్యాంక్ లో డిపాజిట్ చేసి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో ప్రధాన అర్చకులు కృష్ణమూర్తి, ఇన్‌స్పెక్టర్ రామకృష్ణ పాల్గొన్నారు.

విచ్చలవిడిగా బెల్ట్ షాపులు

ప్రజాశక్తి-విడవలూరు: మండలంలో బెల్ట్ దుకాణాలు విచ్చలవిడిగా వెలుస్తున్నాయి. సంబంధిత అధికారులు నిద్రావస్థలో ఉండడంతో బెల్ట్ దుకాణాలకు పగలు రాత్రి తేడా లేకుండా అధిక ధరలకు విక్రయిస్తూ మద్యం ఏరులై పారుతుంది. గ్రామంలోని మహిళలు అనేక ఇబ్బందులకు గురవుతూ అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ మద్యం దుకాణాలతో కూలి పనులు చేసుకునే సామాన్య మధ్యతరగతి ప్రజలు అప్పుల పాలవుతున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు ప్రజల ప్రాణాలతో చెలగాట మాడు తున్న బెల్ట్ షాపుల పై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఉరేసుకొని విద్యార్థిని మృతి

ప్రజాశక్తి ఆత్మకూరు అర్బన్ :ఆరవ తరగతి చదివే విద్యార్థిని నిహారిక (11) ఏ కష్టం వచ్చిందో ఏమోగానీ ఇంటిలోని బాత్రూంలో ఉరివేసుకొని ఆత్మ హత్య చేసుకున్న సంఘటన నెల్లూరు జిల్లా ఆత్మకూరు పట్టణంలోని వందూరు గుంట ప్రాంతంలో చోటుచేసుకుంది. పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో ఆరవ తరగతి చదువుతున్న నిహారిక రోజులాగే ఈరోజు కూడా పాఠశాలకు వెళ్లి మధ్యాహ్నం రెండు గంటల సమయంలో ఇంటికి వచ్చింది. ఆ సమయంలో ఇంట్లో ఎవరూ లేకపోవడంతో ఇంట్లోని బాత్రూంలో ఉరి వేసుకుందని తాను ఇంటికి వచ్చి చూసేలోపు బాత్రూంలో ఉరివేసుకొని వేలాడుతూ ఉందని బాలిక తల్లి తెలిపింది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని మృతదేహన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ఆత్మహత్యకు గల కారణాలపై విచారణ చేపట్టారు.

స్వచ్ఛ ఆంధ్ర దివాస్

ప్రజాశక్తి-కావలి: కావలి మున్సిపల్ కమిషనర్ జి. శ్రావణ్ కుమార్ ఆదేశాల మేరకు గురువారం కావలి పురపాలక సంఘం పరిధిలోని వడ్డెపాలెం, వైకుంఠ పురం పరిసర ప్రాంతాలలో “స్వచ్ఛ ఆంధ్ర–స్వచ్ఛ దివాస్”కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో భాగంగా ప్రధాన రహదారి ప్రాంతాలు శుభ్రపరచడం జరిగింది. ఈ కార్యక్రమం లో కావలి మున్సిపల్ కమిషనర్, సచివాలయ సిబ్బంది, పురపాలక సిబ్బంది పాల్గొన్నారు. అదే విధంగా వార్డు నెం. 14లో పరిసం ప్రాంతాలలో గ్యాంగ్ వర్క్ నిర్వహించారు.

వార్షికోత్సవ క్రెడిట్ ప్లాన్ సమావేశం

ప్రజాశక్తి-ఎఎస్‌పేట :మండలం లోని అనుమసముద్రం గ్రామపం చాయతీలో సంఘం బంధం విఒ మీటింగ్ ఎపిఎం సతీష్ కుమార్ ఆధ్వ ర్యంలో నిర్వహించడం జరి గింది. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ... పొదుపు సంఘా లలోని మహిళలు జీవనోపాధి మెరుగు పడేందుకుగాను వార్షికోత్సవ క్రెడిట్ ప్లాన్, ఎల్ హెచ్ ప్లాన్ గురించి సమగ్రంగా సర్వే చేయమని ఆయా సంఘాల్లోని ఈ ఎన్ ఆర్ టి ఎస్ సభ్యులకు, విఒఎ లకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిసి పి.లత, విఒఎ శారద, పొదుపు సంఘాల సభ్యులు పాల్గొ న్నారు.


మాట్లాడుతున్న డాక్టర్ శేషారత్నం

సాధారణ ప్రసవాలకు ప్రాధాన్యం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ :ఆత్మకూరు: సుఖ ప్రసవాలు జరిగేందుకు గర్భిణులు సహకారం అందివ్వాలని, వైద్యుల సూచనలు పాటిస్తూ జాగ్రత్తలు తీసుకోవాలని ఆత్మకూరు జిల్లా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శేషారత్నం అన్నారు. ఆస్పత్రిలో గురువారం ప్రత్యేక గర్భిణుల ఓపీ కౌంటర్ల వద్ద సిజేరియన్ వద్దు–సాధారణ ప్రసవాలు ముద్దు అంటూ అవగాహన కార్యక్రమం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణులు వైద్యుల సూచనలు, సలహాలు పాటిస్తూ పౌష్టికాహారం తీసుకుంటూ వ్యాయామం, తగిన విశ్రాంతి తీసుకోవాలని సూచించా రు. అప్పుడే సాధారణ డెలివరీలకు అవకాశం ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఆర్ఎంఒ డాక్టర్లు ఉషసుందరి, కిరణ్, మమత, అనూష తదితరులు పాల్గొన్నారు.

సీడ్స్ సంస్థను సందర్శించిన కలెక్టర్

ప్రజాశక్తి-దుత్తలూరు:దుత్తలూరులోని సీడ్స్ ఉపాధి శిక్షణ సంస్థను కలెక్టర్ ఓ. ఆనంద్ గురువారం సందర్శిం చారు. ఈ సందర్భంగా సంస్థలో జరుగుతున్న కార్యక్రమాలు, అందిస్తున్న సేవలపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. కుట్టు శిక్షణ, నైపుణ్య శిక్షణ, వ్యవసాయం, కంటి పరీక్షలు తదితర వాటి గురించి అడిగి తెలుసుకున్నారు. గ్రామీణ ప్రాంతంలో ప్రజలకు ఈ సంస్థ సేవలందిస్తుందని సంతృప్తి వ్యక్తం చేశారు. ఆయన వెంట దుత్తలూరు తహశీల్దార్ యనమల నాగరాజు, ఎంపీడీఓ, పలు శాఖల అధికారులున్నారు.